జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 16 మే 2026 పేజీలు : 14





2 లో..

## టాపర్‌గా నిలిచిన సందీప్ కు ఘనంగా సన్మానం


2

## గత పాలనలో అవినీతితో సంబంధం లేదు... మా పాలనలో అవినీతికి తావు లేదు - మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్‌ల వెల్లడి


2

## ధాన్యం నిల్వలు ఆలస్యం కాకూడదు -- వెంటనే మిల్లులకు తరలించాలి


2

## భువనగిరిలో డ్రగ్స్ కలకలం

బ్రౌన్ షుగర్ అమ్ముతున్న
ముఠాను పట్టుకున్న భువనగిరి
పట్టణ పోలీసులు
5లక్షలు విలువ గల డ్రగ్స్ సెల్
ఫోన్లు నగదు స్వాధీనం
కేసు నమోదు చేసి
రిమాండ్ కి తరలింపు
గంజాయి డ్రగ్స్ అమ్మే వారిపై
పీడీ యాక్ట్ ప్రయోగిసాం
పట్టణ ఇన్స్పెక్టర్ రమేష్

### ధాన్యం కొనుగోళ్లను ముమ్మరం చేసేందుకు మండల ప్రత్యేక

# అధికారులు కొనుగోలు కేంద్రాలను సందర్శించాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

ధాన్యం కొనుగోళ్లను మరింత ముమ్మరం చేసేందుకు మండల ప్రత్యేక అధికారులు కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. శుక్రవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ప్రభుత్వం ప్రాధామ్య పథకాలపై సమీక్షించారు. ప్రభుత్వ పథకాల లక్ష్యాల సాధనలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు.


11 లో..

### ఆదాయ వనరుల పెంపుపై స్థానిక

## సంస్థలు దృష్టి సారించాలి


7

### జంతు హింసకు పాల్పడితే

## కఠిన చర్యలు




10

# ధాన్యం నిల్వలు ఆలస్యం కాకూడదు -- వెంటనే మిల్లులకు తరలించాలి

## -యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

## ధాన్యాన్ని బియ్యంగా మార్చే ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

**భూదాన్ పోచంపల్లి, మే 15 (ప్రజాజ్యోతి)**



మండల పరిధి ముక్తాపూర్ గ్రామంలోని విజయదుర్గ రైస్ మిల్లును యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి శుక్రవారం పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎక్కువకాలం కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ ఉంచకుండా వెంటనే మిల్లులకు తరలించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మిల్లులో ధాన్యం నిల్వలు, అన్‌లోడింగ్ ప్రక్రియ, మిల్లింగ్ కార్యకలాపాలను పరిశీలించిన కలెక్టర్, ప్రస్తుతం మిల్లులో ఉన్న స్టోరేజ్ సామర్థ్యం, రోజుకు ఎన్ని లారీలు ధాన్యం వస్తున్నాయనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. లారీలు వచ్చిన వెంటనే అన్‌లోడ్ అయ్యేలా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు చేపట్టాలని, రైతులు తీసుకొచ్చిన ధాన్యం నాణ్యత కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మిల్లు యాజమాన్యానికి ఆదేశించారు. అనంతరం ధాన్యాన్ని బియ్యంగా మార్చే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం శుభ్రపరిచే విధానం, డ్రైయింగ్, మిల్లింగ్, పాలిషింగ్ దశలను పరిశీలిస్తూ నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రభుత్వానికి సరఫరా చేసే బియ్యం నాణ్యంగా ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై మేనేజర్ హరికృష్ణ, ఎంపీడీఓ సత్యనారాయణ, డిప్యూటీ తహశీల్దార్ నాగేశ్వరరావు, ఆర్ఐ వెంకట్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గత పాలనలో అవినీతి తో సంబంధం లేదు... మా పాలనలో అవినీతికి తావు లేదు - మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ ల వెల్లడి

**మిర్యాలగూడ, మే 15, ( ప్రజాజ్యోతి ):**

తాము అధికారంలోకి వచ్చి నాలుగు నెలల కాలం మాత్రమేనని గతంలో జరిగిన అవినీతి, అక్రమాలకు మాకు ఎలాంటి సంబంధం లేదని మునిసిపల్ చైర్ పర్సన్ చిలుకూరు సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్ లు అన్నారు. శుక్రవారం స్థానిక మునిసిపల్ కార్యాలయం చైర్మన్ ఛాంబర్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమ హయాంలో అవినీతి జరిగితే సహించేది



లేదన్నారు.కొద్దిరోజులుగా వెలుగు చుసినవన్నీ గత ప్రభుత్వ కాలంలో, గత మునిసిపల్ పాలక వర్గంలో జరిగిన పనులన్నారు.ఇటీవల జరిగిన ఏసీబీ దాడుల్లో సైతం వెలుగు చూసిన అంశాలన్నీ ఆ కాలానికి సంబంధించినవేనని సుధా,శిరీష లుతెలిపారు. ఇటీవల జరిగిన ఏసీబీ దాడుల వలన ప్రజల్లో అనేక అపోహలు వచ్చాయని, వాటిని పత్రికముఖంగా తొలగించి తమ పాలనా నిబద్ధతను, వాస్తవాలను తెలియజేయడం తమ బాధ్యత అన్నారు. ఇటీవల మున్సిపాలిటీలో అక్రమాలు అవినీతి అంటూ వరుస కథనాలు వస్తున్నాయని వాటితో తమకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. కొన్ని పనులు నేరుగా పర్యవేక్షిస్తున్నా , ఆ పనుల నిధులన్నీ కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన నిధులని వారు తెలిపారు. తమ పరిధిలో లేని అంశాల పట్ల తాము మాట్లాడలేమన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలు నమ్మవద్దని నిజాయితీతో అవినీతికి ఆస్కారమివ్వకుండా మిర్యాలగూడ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని తెలిపారు. డంపింగ్ యార్డు పనులు నేరుగా మునిసిపల్ పరిపాలన శాఖ డైరెక్టర్ యే సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నారని ఎలాంటి అవకతవకలు జరిగే అవకాశం లేదన్నారు. భవిష్యత్తులో కూడ పట్టణ అభివృద్ధికి అనేక పథకాలు రూపొందించామని వారన్నారు.

# అసంపూర్తిగా జామ చెట్ల బావి బికొండాపురం రోడ్డు

**మోత్కూరు, మే 15 (ప్రజాజ్యోతి):**

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని జామ చెట్ల బావిబి కొండాపురం రోడ్డు అసంపూర్తిగా నిలిచిపోవడంతో ఈ రోడ్డు వెంట వెళ్లే వాహనదారులు ప్రమాదవశాత్తు కింద పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ రోడ్డు కాంట్రాక్టర్ కేవలం కంకర పోసి డాంబర్ పోయక పోవడంతో ఈ రోడ్డు వెంట వెళ్లే ద్విచక్ర వాహనదారులు బైకులు స్కిడ్ అయి కింద పడుతున్నారు. వెంటనే ప్రభుత్వం ఈ రోడ్డుకు తగిన నిధులు మంజూరు చేసి బీటీ రోడ్డు వేయాలని ప్రజలు కోరుతున్నారు.



# టాపర్ గా నిలిచిన సందీప్ కు ఘనంగా సన్మానం

**హాలియా,మే15(ప్రజా జ్యోతి)**

ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో మండలంలోని యాచారం గ్రామానికి చెందిన బుర్రి సందీప్ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి ఉత్తమ ప్రతిభ కనబరిచి 538/600 మార్కులు సాధించినందుకు ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ సందీప్ ను అభినందించారు. శుక్రవారం తన నివాసంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ప్రతిభ కనబరిచిన సందీప్ కు నగదు పారితోషికాన్ని అందజేశారు. నిరుపేద కుటుంబంలో జన్మించి ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి ప్రతిభ కనబరిచిన సందీప్ భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుర్రి ముత్తయ్య యాదవ్,కట్టెబోయిన మల్లేష్ యాదవ్,శీలం శేఖర్,నడ్డి సైదులు,కట్టెబోయిన సైదులు, రవి,శంకర్,నాగయ్య,అంజయ్య, పుట్టవిజయ్,మన్నెం కోటి తదితరులు పాల్గొన్నారు.

# వేణు డాన్స్ అకాడమీ ప్రారంభోత్సవం

**ఆలేరు మే 15 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో వేణు డాన్స్ అకాడమీ నిర్వాహకులు సంగి వేణు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లాసికల్ ఫోటో డ్యాన్సు ఫైల్స్ లో ప్రశిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాకమ్మ, భీమగోని సంతోష్, ప్రతిభ పాఠశాల యజమాన్యం సోమిరెడ్డి, టీచర్లు వేసవి శిక్షణ తరగతుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# భువనగిరిలో డ్రగ్స్ కలకలం

## బ్రౌన్ షుగర్ అమ్ముతున్న ముఠాను పట్టుకున్న భువనగిరి పట్టణ పోలీసులు

## 5లక్షలు విలువ గల డ్రగ్స్ సెల్ ఫోన్లు నగదు స్వాధీనం

## కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలింపు

## గంజాయి డ్రగ్స్ అమ్మే వారిపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తాం

## పట్టణ ఇన్స్పెక్టర్ రమేష్

**భువనగిరి,మే 15**

(ప్రజాజ్యోతి)శుక్రవారం మధ్యాహ్నం విశ్వసనీయ,సమాచారం మేరకు,భువనగిరి పట్టణం లోని ప్రభుత్వ,జూనియర్ కాలేజీ గ్రౌండ్లో డ్రగ్స్ అమ్ముతు న్నారని,తెలియగా ఎస్సై లక్ష్మీనరసయ్య సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించగా ఇద్దరు వ్యక్తులు అనుమా నాస్పదంగా తిరుగుచుండగా వారిని,ఆపి ప్రశ్నించగా వారి యొక్క,పేర్లు హబీబుర్రహ్మాన్ 48 సం /మరియు ఎస్.కె ఖాదిర్,30,వారి వద్ద 50 గ్రాములు బ్రౌన్ షుగర్ ను సీజ్ చేయడం జరిగిందని పట్టణ ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపారు ఇట్టి బ్రౌన్ షుగర్ విలువ సుమారు,5 లక్షలు ఉంటుందని దీనిని వీరు పశ్చిమబెంగాల్ మరియు బంగ్లాదేశ్ బార్డర్ వద్ద గల మాల్దా,జిల్లా నుంచి తీసుకు వచ్చి ఇక్కడ అధిక లాభాలకు అమ్ముతున్నారని తెలిపారు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రెండు సేల్ ఫోన్ లను నగదును రికవరీ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని అన్నారు. అదే విధంగా పట్టణం లో ఎవరైనా అనుమానస్పదంగా తిరిగే వారిని గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే డ్రగ్స్ గంజాయి లాంటి ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకొని వారిపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని తెలిపారు..

# కాంగ్రెస్ తోనే పేదల సొంతింటి కల సాకారం



హాలియా,మే15(ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోనే పేదల సొంతింటి కల సాకారమవుతోందని హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డులో తక్కెళ్ళపల్లి కృష్ణ మహేశ్వరి లు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదోడి కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి లకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లు బొంగరాల ఏసు రాజు,చెరుపల్లి ముత్యాలు,నకిరేకంటి అన్నపూర్ణ సైదులు,శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# బయట ఆహారం తింటున్నారా...? తస్మాత్ జాగ్రత్త

## –వీలైనంత వరకు ఇంటి భోజనాలకే ప్రాధాన్యత ఇవ్వండి..

నాంపల్లి, మే,15(ప్రజా జ్యోతి): చాలా మంది బయట ఆహారాన్ని ఇష్టంగా తింటుంటారు. బయట ఆహారం తినేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, కల్తీ నూనెలు మరియు అపరిశుభ్రత వల్ల ఫుడ్ పాయిజనింగ్, వాంతులు, విరోచనాలు, దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ఫుడ్





సేఫ్టీ అధికారులు వెల్లడించారు. ఇటీవలే నాంపల్లిలో ఫ్యామిలీ, చట్నీస్ ఫ్యామిలీ రెస్టారెంట్, బేకరీ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో తనిఖీల్లో బయటపడ్డాయి. ఎలాంటి శుభ్రత ప్రమాణాలు పాటించకుండా నిల్వ ఉంచినట్లు అధికారులు గుర్తించారు. ప్రజలు జాగ్రత్తలు వహించాలని అన్నారు. పాడైన ఆహారం తిని రోగాలు కొని తెచ్చుకోవద్దని తెలిపారు. ఎక్కువ రోజులు ఫ్రిజ్లో ఉన్న ఐస్ క్రీమ్ సైతం తినొద్దని సూచిస్తున్నారు. చిన్న పిల్లలు, వృద్దులపై ఆహార కలుషితం తీవ్ర ప్రభావం చూపుతుందని, జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చికెన్, మటన్ బిర్యానీ, స్వీట్స్ తయారీలో ఎసెన్స్, సింథటిక్ రంగులు కలిపి అధికంగా వేస్తుండడంతో క్యాన్సర్ వంటి వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంది. ఎక్కువ రోజులు ఫ్రిజ్లో ఉంచి వాడుతుంటారు. నిల్వ మాంసం తింటే అజీర్తి సమస్యలు, ముఖ్యమైన అవయవాలు పనిచేయకపోవడం వంటి సమస్యలు వస్తాయి. బయట ఆహారం తిన్న గంట నుంచి 36 గంటల వరకు ఎప్పుడైనా ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని అంటున్నారు. క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన జబ్బుల బారిని పడకుండా ఉండాలంటే బయట ఫుడ్, ముఖ్యంగా ఫాస్ట్ ఫుడ్ దొరికే వాటికి దూరంగా ఉండడమే శ్రేయస్కారం. వీలైనంత వరకు ఇంటి భోజనాలకే ప్రాధాన్యత ఇవ్వండి... మీ ఆరోగ్యాలను కాపాడుకోండి...

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

## ఒక్కో సెంటర్ 8 నుంచి 10 లారీలు లోడ్ అయ్యేలా చర్యలు చేపట్టాలి

## – జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

భూదాన్ పోచంపల్లి, మే 15 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం జాలూరు గ్రామంలోని పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి శుక్రవారం పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, లోడింగ్ ప్రక్రియలో జాప్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులను, నిర్వాహకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కొనుగోలు ప్రారంభించి ఎన్ని రోజులు అయ్యిందని, ఇప్పటివరకు ఎంత మేర ధాన్యం కొనుగోలు చేశారని కలెక్టర్ ఆరా తీశారు. ప్రస్తుతం కేంద్రంలో ఎంత ధాన్యం నిల్వ ఉందో కూడా పరిశీలించారు. రైతులు ధాన్యాన్ని కేంద్రానికి తీసుకొచ్చిన తర్వాత ఎక్కువసేపు వేచి ఉండాల్సిన పరిస్థితి రాకుండా వేగంగా కొనుగోళ్లు కొనసాగించాలని సూచించారు. రోజుకు ఎన్ని లారీల ధాన్యం లోడింగ్ చేస్తున్నారని అడిగి తెలుసుకున్న కలెక్టర్, లారీలు సరిపడా ఉన్నాయా అని పరిశీలించారు. లారీలు తక్కువగా రావడం వల్ల కాంటా ప్రక్రియలో ఆలస్యం జరుగుతుందా అని అధికారులను ప్రశ్నించారు. ా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అందుకు అనుగుణంగా ధాన్యం కాంటా వేయాలని తెలిపారు. మిల్లుల వద్ద ధాన్యం వెంటనే అన్‌లోడ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం చేయవద్దని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై మేనేజర్ హరికృష్ణతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎన్ వి ఆర్ ట్రస్ట్, బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో... క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

మిర్యాలగూడ, మే 15,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో శుక్రవారం వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరంలో ఎన్.వి.ఆర్ ట్రస్ట్, బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు క్రీడా కిట్ లు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లోముఖ్యఅతిథి గా ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరం నిర్వహించటం చాలా సంతోషకర విషయమన్నారు. ఈ క్యాంపులో 250 టీషర్ట్స్ ప్రతిరోజు 5000 రూపాయల అల్పాహారం క్రీడాకారులకు ఇవ్వడం చాలా గర్వకారణం అన్నారు. ఫౌండేషన్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఎంత ఎత్తు ఎదిగిన ఒక క్రీడాకారుడుగా ఇట్లాంటి కార్యక్రమాలు చేయడం చాలా అభినందించగల విషయం అని అన్నారు. అదేవిధంగా క్రీడాకారులు ప్రతినిత్యం ప్రాక్టీస్ చేస్తూ జాతీయ స్థాయికి ఎదగాలని ఆశిస్తున్నాన న్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, 6వ,వార్డు కౌన్సిలర్ అడావత్ అశోక్, కౌన్సిలర్ సైదులు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజారుద్దీన్,25 వ వార్డు కాంగ్రెస్ ఇన్చార్జి జానకిరామ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుడిపాటి కృష్ణ,ఆర్గనైజర్ కె. వెంకటేశ్వర్లు యాదవ్,పిడి, కోచ్ లు నాగరాజు గడగోజు అశోక చారి, భీమేష్, లక్ష్మణ్,సతీష్,మహేష్, జనార్దన్ రెడ్డి, బిఎల్ఆర్ బ్రదర్స్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో... సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**మిర్యాలగూడ, మే 15,( ప్రజాజ్యోతి ):**



మిర్యాలగూడ పట్టణంలో అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి ఘనంగా పాలాభిషేకం చేశారు.వడ్డెర సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజా శ్రీనివాస్,రాష్ట్ర అధ్యక్షుడు మంజుల రమేష్ ల ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా అధ్యక్షుడు వేముల సుధాకర్ నేతృత్వంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వడ్డెర సామాజిక వర్గానికి చెందిన గుంజా రేణుక - నారాయణ ని తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించినందుకు కృతజ్ఞతగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ు హర్షం వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు .ఈ నియామకం ద్వారా ప్రభుత్వం వెనుకబడిన వర్గాలు (బిసి)లకు ప్రాధాన్యత ఇస్తుందనే సంకేతాన్ని పంపినట్లయిందన్నారు. వేముల సుధాకర్ మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో వడ్డెరల అభివృద్ధికి ఈ పదవి ఎంతోదోహదపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం 36వ, వార్డ్ అధ్యక్షుడు వేముల లాలు, రవి, ఎల్లయ్య, సైదులు, నరసింహ, లక్ష్మయ్య, ఎల్లయ్య, బాలరాజు, అంజయ్య, బక్క శ్రీను, దామరచర్ల అధ్యక్షుడు బిక్షమయ్య, రాములు, కొండలు, రంగయ్య, వెంకటేశ్వర్లు, గోవింద్, జానకిరాములు, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

చండూరు మే 15 (ప్రజాజ్యోతి): ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో చండూరు మున్సిపాలిటీ కి చెందిన గాంధీజీ విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి 588 /600 మార్కులతో కారింగు దీక్షిత మునుగోడు నియోజకవర్గం మొదటి ర్యాంకును సాధించినందులకు గాను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి శాలువా కప్పి, పుష్పగుచ్ఛమును అందించి ఘనంగా సన్మానించి, అభినందించారు. అలాగే 580 మార్కులు సాధించిన శిరంశెట్టి అక్షరను, 579 మార్కులు సాధించిన కందుల దివ్యను, 575 మార్కులు సాధించిన తుమ్మల జయశ్రీని, 573 మార్కులు సాధించిన ఆలేటి శిరీషను, 572 మార్కులు సాధించిన భూతరాజు ఐశ్వర్యను, 571 మార్కులు సాధించిన నారాబోయిన కుమార స్వామిలందరిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గాంధీజీ విద్యాసంస్థలు గత సంవత్సరం 590 మార్కులతో జిల్లా మొదటి ర్యాంకులు సాధించి, మళ్లీ ఈ సంవత్సరం కూడా 588 మార్కులను సాధించి మునుగోడు నియోజకవర్గం లో మొదటి స్థానంలో ఉండడం గర్వకారణం అని అన్నారు. విద్యార్థులందరూ బాగా కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, పుట్టిన ఊరుకు, కన్న తల్లిదండ్రులకు, చదివిన పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తున్న గాంధీజీ



విద్యాసంస్థల యాజమాన్యంను, ఉపాధ్యాయ బృందంను అభినందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, చండూరు మున్సిపల్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్లు సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్ కందుల కృష్ణయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు బావిలో పడి బాలుడు మృతి

**గరిడేపల్లి,మే 15(ప్రజా జ్యోతి):**

ప్రమాదవశాత్తు బావి లో పడి బాలుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని మంగాపురం గ్రామంలో జరిగింది. స్థానిక ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మంగాపురం గ్రామానికి చెందిన గుండు అంజయ్య ఇద్దరు కుమారులు కాగా పెద్ద కుమారుడు గుండు సాయి (14) నేరేడుచర్ల లోని గురుకుల పాఠశాలలో 7 వ తరగతి పూర్తి చేసి వేసవి సెలవులు అయినందున ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఈ క్రమంలో



శుక్రవారం ఉదయం మృతుడు సాయి తన స్నేహితులతో కలిసి ముంజకాయలకు వెళ్లారు. అనంతరం అక్కడే ఉన్న బాణోతు రామచంద్ర బావిలో ఈతకు దిగారు.మృతుడు సాయి కి ఈత రాకపోవడంతో బావిలో మునిగి చనిపోయాడు. మృతుని తండ్రి గుండు అంజయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

# పెంచిన పెట్రోల్,డీజిల్ ధరలు తగ్గించాలి

**తుంగతుర్తి, మే 15,(ప్రజా జ్యోతి):**

కేంద్ర బీజేపీ ప్రభుత్వం అడ్డు అదుపు లేకుండా పెంచుతున్న పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం అయిన విలేకరులతో మాట్లాడుతూ...పెరుగుతున్న ఇంధన ధరల వల్ల సామాన్య ప్రజల జీవనం తీవ్రంగా దెబ్బతింటోందని, కేంద్ర ప్రభుత్వం ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతోందని విమర్శించారు.ఇలాంటి అన్యాయ ధరల పెంపులను అడ్డుకునేందుకు ప్రజలను చైతన్యవంతం చేస్తూ నేడు తుంగతుర్తి మండల



కేంద్రంలో నిర్వహించే నిరసన కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు ..శాస్త్రవేత్త డాక్టర్ .శ్రీధర్

## -అన్నదాతల అవగాహన

నిడమానూరు,మే15(ప్రజాజ్యోతి):ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయశాఖ



సంయుక్తంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు నిడమనూరు మండలంలోని ఇండ్లకోటయ్య గూడెం గ్రామంలో నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ పరిశోధన సంస్థ కంపసాగర్, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ .శ్రీధర్ మాట్లాడుతూ రైతులు ,యూరియా వినియోగం తగ్గించాలని, భూసార పరీక్షలు తప్పక చేయించుకొని అవసరం మేరకే ఎరువులను వాడి నేల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి రకాలను వేసి సాగుచేయాలన్నారు. అదేవిధంగా కె.వి.కె కంపాసాగర్, ఉద్యాన శాస్త్రవేత్త టి. హిమబిందు మాట్లాడుతూ రైతులు వరి పంట ఒక్కటే కాకుండా కూరగాయలు, పండ్ల తోటలు, ఆయిల్ పామ్ లాంటి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలన్నారు. సేందీయ వ్యవసాయ పద్ధతులను వివరించి కనీసం కుటుంబ అవసరాల మేరకైనా సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రారంభించాలని కోరారు.అనంతరం ఉద్యాన అధికారి రిషిత మాట్లాడుతూ ఉద్యాన శాఖ అందిస్తున్న సబ్సిడీ ల గురించి వివరించారు.ఈకార్యక్రమంలో నిడమానూరు ఏవో ముని కృష్ణయ్య, ఏఈవో అనిల్ నాయక్ నిడమానూరు, హెచ్ ఈవో బి. సైదులు నిడమానూరు, ఫీల్డ్ ఆఫీసర్ పతంజలి ,సిహెచ్. ప్రసాద్, రంజీత్, సర్పంచ్ పి. కృష్ణయ్య , ఆదర్శ రైతులు జె. రాంబాబు, బి. వెంకయ్య, ఎస్ ఎచ్ జి మహిళలు, పి. విజయలక్ష్మి, ఎన్ . నాగలక్ష్మి,రైతులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు .

# విధులకు ఆటంకంపరిచిన వ్యక్తికి రెండు నెలల జైలు శిక్ష

**తుంగతుర్తి, మే 15,(ప్రజా జ్యోతి):**

విధులకు ఆటంకపరచిన వ్యక్తికి రెండు నెలల జైలు శిక్ష జరిమానా

విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ కు ఆటంకం కలిగించిన వ్యక్తికి రెండు నెలలు జైలు శిక్ష రూ.2200 జరిమానా విధిస్తూ తుంగతుర్తి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి ఎండి గౌస్ పాషా తీర్పు చెప్పారు. 28- 8- 2019 న ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ శిబిరంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ బిక్కు శ్రీనివాస్ పట్ల తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన పెద్ద బోయిన అజయ్ మద్యం సేవించి దురుసుగా ప్రవర్తిస్తూ దౌర్జన్యానికి దిగి విధులకు ఆటంకపరిచాడు. ఈ విషయమై ఆ కానిస్టేబుల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఇన్చార్జి ఎస్సై ప్రశాంత్ కేసు నమోదు చేసి విచారణకు కోర్టుకు అప్పగించారు. శుక్రవారం సాక్షాదారులను పరిశీలించిన న్యాయమూర్తి.. అజయ్ కుమార్ ను దోషిగా నిర్ణయించి రెండు నెలలు జైలు శిక్ష రూ.2200 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

# తెలంగాణ చేనేత చరిత్రలో స్వర్ణాక్షరాల ఘట్టం

**కేన్స్ రెడ్ కార్పెట్‌పై పోచంపల్లి ఇక్కత్ తొలి అడుగు**

**భూదాన్ పోచంపల్లి, మే 15 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ చేనేత కళకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చే అరుదైన ఘట్టానికి రంగం సిద్ధమైంది. రష్మీ ఠాకూర్, ఇక్కత్ హ్యాండ్లూమ్స్ అంబాసిడర్‌గా 2026 మేలో జరిగే 79వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ రెడ్ కార్పెట్‌పై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించనున్నారు. తెలంగాణ చరిత్రలో తొలిసారిగా పోచంపల్లి ఇక్కత్ చేనేత ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక వేదికపై అడుగుపెట్టనుంది. ఈ సందర్భంగా రష్మీ ఠాకూర్ భావోద్వేగ సందేశం విడుదల చేశారు. "ఇది నా ఒక్కదాని గర్వం కాదు.. పోచంపల్లిలో మగ్గం ముందు వందల గంటలు శ్రమించిన ప్రతి నేతన్న, నేతక్క గర్వం. మన దారం ఇప్పుడు ప్రపంచ దారంగా మారింది" అని ఆమె పేర్కొన్నారు. ఇక్కత్ హ్యాండ్లూమ్స్ అంబాసిడర్‌గా అవకాశం కల్పించిన భారత ప్రభుత్వ జౌళి



మంత్రిత్వ శాఖ, చేనేత అభివృద్ధి కమిషనర్ కార్యాలయం, వీవర్స్ సర్వీస్ సెంటర్ హైదరాబాద్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పీపీసీఎల్ వేవ్స్, పోచంపల్లి టై అండ్ డై సంస్థలు, పోచంపల్లి నేతన్నలు, నేతక్కలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. "మగ్గం నుండి రెడ్ కార్పెట్ మెట్ల వరకు.. తెలంగాణ నుండి కేన్స్ వరకు.. ఈ ప్రయాణం ప్రారంభమైంది" అంటూ ఆమె సందేశాన్ని ముగించారు.



# పెంచిన పెట్రోలు,డీజిల్ రేట్లు తగ్గించాలంటూ... ఆటోకు తాడుగట్టి లాగుతూ సిపిఐ నిరసన

**మిర్యాలగూడ,మే 15, ( ప్రజాజ్యోతి ):**

కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోల్ రేట్లను తగ్గించాలంటూ శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని సాగర్ రోడ్డులో సిపిఐ ఆధ్వర్యంలో ఆటోకు తాడుకట్టి లాగుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను యుద్ధప్రాతిపదికన తగ్గించాలని డిమాండ్ చేశారు. లీటర్ పెట్రోల్ కు 3.39రూపాయలు,డీజిల్పై 3.24 రూపాయలు పెంచి వాహనదారులు, రైతులు, ప్రజల పై అధిక భారం మోపుతున్నారు అన్నారు.నిత్యవసర వస్తువుల సరుకులపై ఎక్కువగా ప్రభావం పడే పరిస్థితి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనాలోచిత ఆలోచనల వల్లే ఈ పరిస్థితి వచ్చిందని కేంద్ర ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. రైతులు ఖరీఫ్ పంటకు సిద్ధమయ్యే తరుణంలో డీజిల్ పెంచడం వలన రైతులపై ఎక్కువ భారం పడే పరిస్థితి ఉందన్నారు. డీజిల్ పెరగడం వలన రవాణా వ్యవస్థ మీద ప్రభావం పడి నిత్యావసర వస్తువుల సరుకులు, కూరగాయలు, పండ్లు, ఫలాల



ధరలు పెరిగి సామాన్యులపై గుదిబండగా మారనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శులు జిల్లా యాదగిరి, పోలేపల్లి ఉదయ్ కుమార్,మండల సమితి సభ్యులు గువ్వల మట్టయ్య, జమ్ముల కోటయ్య, భాస్కర్ల పరమేష్, దోనేటి వెంకన్న, శుద్ధ బోయిన రాములు, ఎస్కే రహీం, బంటు దేవివరప్రసాద్, సిహెచ్ రమేష్, రఘు పాల్గొన్నారు.

# హిడ్మాను పట్టుకునే ప్రభుత్వం... బండి భగీరథను ఎందుకు కాపాడుతోంది?

**తుంగతుర్తి, మే 15,(ప్రజా జ్యోతి):**

మైనర్ బాలిక ఫిర్యాదుపై బండి భగీరథపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపియు ఎస్ఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ దైద వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన కొత్తగూడెం గ్రామంలోని కామ్రేడ్ మారోజు వీరన్న స్థూపం వద్ద మాట్లాడుతూ... సాధారణ ప్రజలపై కఠినంగా వ్యవహరించే పోలీసు




వ్యవస్థ, రాజకీయ నేతల కుటుంబ సభ్యుల విషయంలో ఎందుకు మౌనం పాటిస్తోందని ప్రశ్నించారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, బీజేపీ నేత తన కుమారుడి వ్యవహారంపై నైతిక బాధ్యత వహిస్తూ పదవికి రాజీనామా చేయాలని ఆయన కోరారు. మహిళల రక్షణ పేరుతో పెద్ద పెద్ద మాటలు చెప్పే నాయకులు, ఈ ఘటనపై స్పందించాలని డిమాండ్ చేశారు. మైనర్ బాలిక కుటుంబానికి న్యాయం జరిగే వరకు ప్రజలు, విద్యార్థులు, మహిళా సంఘాలు పోరాటం కొనసాగించాలని వెంకన్న పిలుపునిచ్చారు.

# ఘనంగా బొడ్రాయి పండుగా మహోత్సవాలు.

**నాగారం మే 15 ప్రజా జ్యోతి.**

నాగారం మండల పరిధిలోని ఈటూర్ గ్రామం బొడ్రాయి పండుగా రెండవ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు అందరు జలబిందేలతో జభిషేకం చేసి బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ వంగూరి దామోదర్ మాట్లాడుతూ గ్రామ దేవత ఆశీస్సులతో గ్రామంలో ప్రతి ఒక్కరికి పాడి పంటలు సమృద్ధిగా పండి సుఖశాంతులతో వర్ధిల్లాలి అని గ్రామ దేవతను వేడుకున్నారు. భక్తి శ్రద్ధలతో పండుగను నిర్వహించుకోవాలని అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉప. సర్పంచ్ నగునూరి మంజుల వార్డు మెంబర్ లు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**నాగారం మే 15 ప్రజా జ్యోతి.**

ఇటీవల కాలంలో వైద్యం వికటించి మృతి చెందిన సాయిని శ్రీకాంత్ కుటుంబానికి అర్వపల్లి లోని శ్రీరామ ఫంక్షన్ హాల్లో పేరబోయిన గూడెం ఇసుక రీచ్ ట్రాక్టర్ యజమానులు శ్రీకాంత్ తండ్రికి ఆర్థిక సహాయం అందజేసారు ఈ కార్యక్రమంలో పెరబోయిన గూడెం సర్పంచ్ గండమల్ల లక్ష్మయ్య మానక ఎల్లయ్య పెరబోయిన నాగరాజు మరియు ట్రాక్టర్ యజమానులు అందరూ పాల్గొన్నారు.



# శిథిలావస్థలోని పశువుల ఆసుపత్రి అకస్మిక తనిఖీ...





నిడమానూరు,మే15(ప్రజాజ్యోతి):

శిధిలావస్థలో ఉన్న తుమ్మడం పశువుల ఆసుపత్రిని శుక్రవారం నిడమనూరు మండల పరిషత్ అధికారి హిమ బిందు అకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుమ్మడం శిథిలావస్థలో ఉన్న పశువుల ఆసుపత్రి, నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించారు . అదేవిధంగా వాటికోసం స్థానిక సర్పంచ్ పలుమార్లు ఎంపీడీవో హిమ బిందుకు ఫిర్యాదు చేశారు.ఈ విషయం పై తుమ్మడం గ్రామ పంచాయతీ కార్యదర్శి లింగయ్య తో పాటు ఎంపిడివో లు కలిసి పశువుల ఆసుపత్రి, ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించి వాటికి కావలసిన బడ్జెట్ కోసం పై అధికారులతో మాట్లాడుతానని ఎంపీడీవో హిమ బిందు పేర్కొన్నారు.వారి వెంట పంచాయతీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# బీ జే పీ వత్తిడి వల్లనే బండి సాయి భగీరథ్ ను అరెస్టు చేయకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాపాడుతుంది

### అధికార పార్టీలో మంత్రి కొడుకైనా,తన మనుషులెవరైనా ఎలాంటి నేరానికి పాల్పడినా, తప్పులు చేసినా చట్టం వారికి చుట్టం అవుతుంది.

**ఆర్.సీత, పీ ఓ డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి**

**ఆలేరు మే 15 ప్రజా జ్యోతి**

సామాన్య మహిళలపై,మైనర్ బాలికలపైఅత్యాచారాలు,హత్యలు చేసిన వారికి చట్టం వారికి చుట్టం అవుతుందని,ఈ నేపథ్యంలోనే పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేంద్ర హోమ్ మంత్రి బండి సంజయ్ కొడుకు సాయి భగీరథ్ ను అరెస్టు చేయకుండా బీ జే పీ తీవ్రమైన వత్తిడి తేవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం సాయి భగీరథ్ ను కాపాడుతున్నదని ప్రగతిశీల మహిళా సంఘం(పీ ఓ డబ్ల్యూ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఆర్.సీత స్పష్టం చేశారు.శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో మైనర్ బాలికపై అత్యాచారాన్ని ఖండిస్తూ, బండి సాయి భగీరథ్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల మహిళా సంఘం(పీ ఓ డబ్ల్యూ)ఆధ్వర్యంలో మందనపల్లి లో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయడం చేశారు.ఈ సందర్భంగా సీత మాట్లాడుతూ,పోలీస్ సహాయ మంత్రి అంటే ప్రజలకు సహాయం చేసే విధంగా ఉండకుండా,ప్రజలకు రక్షణ కల్పించకుండా తన ఆచరణ అంతా రెచ్చగొట్టే ప్రసంగాలతోనే సరిపోతుందని,ఈలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యానాల వల్లనే తన కొడుకు అసభ్యకరమైన ప్రవర్తన,ఆచరణ ఉన్నదని,అందులో భాగమే మైనర్ బాలికపై అత్యాచారమని అన్నారు. మైనర్ బాలికపై అత్యాచారం చేసిన భగీరథ్ స్థానంలో ఒక ముస్లిం యువకుడు,లేక ఒక సామాన్యుడు ఉంటే బీ జే పీ వాళ్ళు ఈ పాటికి రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసేవాళ్ళని,పోలీస్ ల పై తమ ప్రభుత్వ పలుకుబడిని ఉపయోగించి విచ్చలవిడిగా దాడులకు పాల్పడేవారని అన్నారు.అట్టడుగు వర్గాల మహిళలపై,దళితులపై,సామాన్య,మధ్యతరగతి మహిళలపై అత్యాచారాలు జరిగితే న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు పోతే చట్టాలు,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు,పోలీస్ లు ఏమీ చేయకుండా,తిరిగి బాదితులనే బద్నాం చేస్తూ,అక్రమ కేసుల్లో యిరికిస్తారని, ప్రభుత్వం క్షణాలలో అరెస్టులు, ఎన్ కౌంటర్ లు,అక్రమ కేసులు నమోదు చేయడం జరిగేదని అన్నారు.చట్టం సామాన్యులకు ఒక తీరు,అధికార పార్టీలకు,సంపన్నులకు, అరాచక శక్తులకు మరో తీరుగా చట్టాలు కొనసాగుతున్నాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు,మరియు మదనపల్లి గ్రామ ఉపసర్పంచ్ పద్మ శశిరేఖ, జిల్లా నాయకురాలు తమ్ముడి మాధవి, తమ్ముడి ఉమా, కడకంచి అనిత, ధార సుగుణ, పద్మ సుస్మిత, మారెబోయిన శ్రీలత,దొప్ప పావని,భవాని,దడిగే సిద్ధమ్మ,సి.హెచ్.కృతిక, నీలం అందాలు కడకంచి సత్తేమ్మ,లక్ష్మీ ప్రసన్న,తనీషా, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా



అధ్యక్షులు కల్లెపు అడివయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్,పీ డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.ఉదయ్,ఐ ఎఫ్ టి యు, ఏ ఐ కె ఎమ్ ఎస్ నాయకులు తమ్ముడి అంజయ్య, డొంకెన శ్రీహరి, దార యాదగిరి, కడకంచి బీరయ్య కడకంచి సత్యనారాయణ, కుర్రి మార్కండేయ,కడకంచి రమేష్ కల్లెపు నిశాంత్ ఉదయ భాస్కర్, సుంచు రాములు కర్రే స్వామి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చందుపట్ల శివరామ క్షేత్రంలో ఘనంగా నందికి అభిషేకం

### మాస శివరాత్రి సందర్భంగా కాశీ విశ్వేశ్వర స్వామికి అన్నాభిషేకం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 15(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా మద్దిరాల మండల పరిధిలోని చందుపట్ల శ్రీ శివరామ క్షేత్రంలో శుక్రవారం మాస శివరాత్రి మరియు త్రయోదశి సందర్భంగా శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకం తదుపరి అన్నాభిషేకం అనంతరం శ్రీ నందీశ్వర స్వామికి పంచామృత అభిషేకం ఆలయ అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకుడు మాట్లాడుతూ సమస్త పితృ దోషాలు జాతక గ్రహ దోషాల నివారణ కోసం మహిమాన్విత కార్యం శ్రీ నందీశ్వర స్వామి వారికి త్రయోదశి రోజున అభిషేకం అనంతరం నందికి విశేష అలంకరణ చేయటం జరుగుతుంది అన్నారు.మాస శివరాత్రి త్రయోదశి రెండు ఒకే రోజు రావటంతో ఘనంగా శివుడికి అన్నభిషేకం అనంతరం ఒకవేయి ఎనిమిది రుద్రాక్షలతో విశేషంగా అలంకరించమన్నారు. ఒకే క్షేత్రంలో శివ కేశవులు కొలువుదీరి భక్తుల కోరిన కోర్కెలు తీర్చి కొంగు



బంగారంగా స్వామి వార్లు ఇక్కడ అనుగ్రహిస్తారని తెలిపారు.ప్రతి సోమవారం శివుడికి అభిషేకం శనివారం రామచంద్ర స్వామికి మరియు శ్రీ కార్యసిద్ధి ఆంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు సింధూర అభిషేకాలు ఆకుపూజలు నిర్వహిస్తామని సమస్త భక్త జనం శ్రీ చందుపట్ల శివరామ క్షేత్రంను దర్శించి తరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రమాదానికి గురైన వారికి పరామర్శ

**మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**





**ఆలేరు మే 15 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని కాటపల్లి గ్రామంలో ఇటీవల ప్రీమియర్ ఎక్స్ప్లోసింగ్ కంపెనీలో ప్రమాదానికి గురైన క్రాంతి రఘు శేఖర్ లను మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి శుక్రవారం సికింద్రాబాద్లోని యశోద ఆస్పత్రిలో వారి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన. పెట్రోల్. గ్యాస్ .సిలిండర్ ధరలను తగ్గించాలి నీలం పద్మ వెంకట్ స్వామి

**ఆలేరు మే 15 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామి విలేకరులతో మాట్లాడుతూ 5 రాష్ట్రాల ఎలక్షన్స్ అయిపోగానే కేంద్రంలో అధికారంలోఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తూ పెట్రోల్ పై3 రూపాయలు. డీజిల్ పై3 రూపాయలు. ఎల్పిజిగ్యాస్ పై 2 రూపాయల/ ధరలను మళ్లీ పెంచడం ప్రజలపై మరింత భారంగా మారిందని నీలం పద్మ అన్నారు. 5 రాష్ట్రాల ఎలక్షన్స్ అయిపోయినంక ధరలను పెంఛన అని చెప్పి మాట తప్పారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం పెరిగిన ఇంధన ధరలతో సామాన్య ప్రజలపై తీవ్ర ప్రభావం. ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని



పెంచిన పెట్రోల్. డీజిల్.గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని లేకపోతే మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాడుతామని వారు హెచ్చరించారు.

# ఆదాయ వనరుల పెంపుపై స్థానిక సంస్థలు దృష్టి సారించాలి

## రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 15(ప్రజాజ్యోతి):స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ, ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు.అనవసర వ్యయాన్ని తగ్గించుకుని, ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్నప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లో తూర్పు తెలంగాణ ప్రాంతీయ ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని హితవు పలికారు.ఆదాయ వనరులు అభివృద్ధి చేసుకుని, పల్లె, పట్టణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం శాస్త్రీయ దృక్పథంతో పని చేయాలని మార్గనిర్దేశం చేశారు.చైతన్యవంతమైన సమాజ నిర్మాణం జరిగి, అన్ని వర్గాల వారు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నదే ఆర్థిక సంఘం ధ్యేయమని స్పష్టం చేశారు.ఆర్థిక అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు సమసిపోయి, మానవ సంపద,వారి శక్తియుక్తులు సమాజానికి ఉపయోగపడేలా కృషి జరగాలన్నారు.ఈ దిశగా ప్రజలకు, ప్రభుత్వానికి కమిషన్ వారధిగా నిలుస్తూ సామాజిక అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఫైనాన్స్ కమిషన్ సూచనలు చేస్తుందని తెలిపారు. ప్రతి నివాస గృహానికి రక్షిత మంచినీటి సరఫరా జరిగేలా పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా కొనసాగేలా స్థానిక సంస్థలు నిశిత పర్యవేక్షణ చేయాలన్నారు. ఇటీవలే కొత్తగా ఎన్నికైన



స్థానిక సంస్థల సదస్సు నిర్వహించారు.స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులు, రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శి కాత్యాయని దేవి, సభ్యురాలు సుజనా యాదవ్, సభ్యులు ఎస్.సుధీర్ రెడ్డితో కలిసి చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సమీక్ష నిర్వహించారు.సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లాలో స్థానిక సంస్థల పనితీరు గురించి చైర్మన్ కు వివరించారు.నగర పాలక సంస్థలు, మున్సిపల్ పట్టణాలు,గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, తడి, పొడి చెత్త సేకరణ, పచ్చదనం పెంపు, పన్ను వసూళ్లు, స్వయం ఉపాధి పథకాల అమలు, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు, గ్రాంట్స్ రూపంలో సమకూరుతున్న ఆదాయం, ఇతర మార్గాల ద్వారా స్థానిక సంస్థలకు అందుతున్న రాబడి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమని గుర్తు చేశారు.దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రామీణ ప్రాంతాల ప్రజలను కూడా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వాములు చేస్తూ, వారి సామాజిక, ప్రజా ప్రతినిధులు ప్రజలకు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడం, స్థానిక సంస్థల బలోపేతంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. నిధుల కోసం పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైనే ఆధారపడకుండా స్థానికంగా ఆదాయం సమకూర్చే అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామాలను, మున్సిపాలిటీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.గ్రామ స్థాయి నుంచి అభివృద్ధి జరిగినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం సిద్ధించినట్లని పేర్కొన్నారు.గ్రామ స్వరాజ్యం రావడమే అసలైన లక్ష్యమని, ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడానికి ప్రతి గ్రామం, మున్సిపాలిటీని ఒక మోడల్గా తీర్చిదిద్దాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ

కార్యక్రమంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల ప్రజా ప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**

**సంస్థాన్ నారాయణపురం,**

మే 15, (ప్రజాజ్యోతి) : గ్రంథాలయాలను విద్యార్థులు యువకులు సద్వినియోగం చేసుకోవాలని సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి కోరారు. శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పుస్తకాల ద్వారా బహుముఖ విజ్ఞానాన్ని సంపాదించుకోవచ్చు అని తెలిపారు. ముఖ్యంగా నిరుద్యోగ యువకులు విద్యార్థులు పుస్తకాలను చదువుకొని పోటీ పరీక్షలకు సిద్ధం కావచ్చునన్నారు. గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వ సహకారాన్ని తీసుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, గ్రంథాలయ పాలకురాలు గంగాపురం ఉదయశ్రీ, వార్డు సభ్యులు సూరపల్లి వెంకటేశం, పందుల యాదగిరి, కట్ల వనజ భాస్కరాచారి, నీళ్ల అనిత శంకర్, సింగపంగా ప్రశాంతి రమేష్, మహమ్మద్ అలీ మా యూసఫ్, ఉప్పల వెంకటేష్, గంగాపురం సాయి, బత్తుల యాదగిరి, సింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# గణపారం లో అర్ధరాత్రి యువకుడి గొంతు కోసి దారుణ హత్య!!

# ఘటనా జిల్లా ఎస్పీ కె. నరసింహా..

## నిందితుల కోసం 3 ప్రత్యేక బృందాలు రంగంలోకి..

## ?నిన్న రాత్రి 10 గంటల వరకు స్నేహితులతో గడిపిన యువకుడు..

## భోజనం చేసి బయటకు వెళ్లి తిరిగి రాని లోకానికి..

## ?పొలాల్లో చెట్టు కింద చేతులు కట్టేసి ఉన్న శవాన్ని చూసి కన్నీరుమున్నీరైన తండ్రి

## ?క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్, సైంటిఫిక్ బృందాలతో విస్తృతంగా ఆధారాల సేకరణ..

## భౌతిక, సాంకేతిక ఆధారాలతో నిందితుల కోసం వేట!

**కోదాడ రూరల్, మే 15 (ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధిలోని కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యంత దారుణమైన, ఘోరమైన హత్య ఉదంతం వెలుగుచూసింది. గణపవరం గ్రామ శివార్లలో ఒక యువకుడిని గుర్తుతెలియని దుండగులు అత్యంత క్రూరంగా, గొంతు కోసి హత్య చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం,గణపవరం గ్రామానికి చెందిన బి. గణేష్ (25) అనే యువకుడు హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తి చేసి, గత నెల రోజులుగా గ్రామంలోనే ఉంటూ వస్తున్నాడు.?గురువారం సాయంత్రం సుమారు 6 గంటల ప్రాంతంలో గణేష్ తన స్నేహితులతో కలిసి స్థానిక ఆలయం వద్దకు వెళ్లాడు. రాత్రి 10 గంటల సమయం వరకు అక్కడే స్నేహితులతో కలిసి గడిపినట్లు సమాచారం. ఆ తర్వాత రాత్రి ఇంటికి చేరుకుని భోజనం ముగించాడు. అనంతరం గణేష్ మళ్లీ గుడి దగ్గరకు వెళ్లి వస్తాను అని కుటుంబ సభ్యులకు చెప్పి రాత్రి వేళ ఇంట్లో నుండి బయటకు వెళ్లాడు. అయితే, శుక్రవారం ఉదయం గణేష్ తండ్రి మైసయ్య లేచి ఇంట్లో చూడగా కుమారుడు కనిపించలేదు. రాత్రంతా గుడి దగ్గరే ఉండిపోయాడేమోనని భావించి చుట్టుపక్కల, గ్రామంలో వెతకడం ప్రారంభించారు.

?ఈ క్రమంలో గణపవరం గ్రామ శివార్లలోని వ్యవసాయ పొలాల్లో ఒక చెట్టు కింద గణేష్ రక్తపు మడుగులో శవమై పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. దుండగులు గణేష్ చేతులను వెనక్కి గట్టిగా కట్టేసి, గొంతు కోసి బ్రూటల్‌గా వికృత చేష్టలతో హత్య చేసినట్లు ఘటనా స్థలాన్ని చూస్తే స్పష్టమవుతోంది. కుమారుడి దారుణ మరణాన్ని చూసి తండ్రి మైసయ్య, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ సమాచారం అందిన వెంటనే కోదాడ రూరల్ ఎస్ఐ బృందం ఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక పరిశీలన జరిపారు. అనంతరం విషయం తెలుసుకున్న మునగాల సిఐ, కోదాడ డిఎస్పి ఘటనా స్థలానికి చేరుకున్నారు.


?ఘటనా స్థలాన్ని పరిశీలించిన సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహా:

?ఘటన తీవ్రతను బట్టి సూర్యాపేట జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఎస్పీ కె. నరసింహ స్వయంగా రంగంలోకి దిగారు. ఆయన ఘటనా స్థలాన్ని సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించారు. సూర్యాపేట నుండి ప్రత్యేకంగా డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ నిపుణులు, సైంటిఫిక్ మరియు టెక్నికల్ ఎవిడెన్స్ బృందాలను పిలిపించి హత్యా స్థలంలో క్లూస్ సేకరించారు. నిందితులు దారుణానికి ఒడిగట్టిన తీరును, అక్కడ లభించిన ఆధారాలను ఎస్పీ సమీక్షించారు.?ఈ సందర్భంగా ఎస్పీ కె.



నరసింహ మీడియాతో మాట్లాడుతూ,ఈ హత్య కేసును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని వెల్లడించారు. క్షుణ్ణంగా భౌతిక, శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలను సేకరిస్తున్నామని, నిందితులను పట్టుకునేందుకు ఇప్పటికే 3 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. ఇదొక నిర్మానుష్య ప్రాంతం కావడంతో దుండగులు ఇక్కడే పక్కా ప్లాన్‌తో హత్యకు పాల్పడినట్లు ప్రాథమికంగా భావిస్తున్నామన్నారు.సాధ్యమైనంత త్వరలోనే నిందితులను గుర్తించి, అరెస్ట్ చేసి చట్టపరంగా కఠినమైన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ ఘోర హత్యతో గణపవరం గ్రామంలో విషాద ఛాయలు అలుముకోగా, కోదాడ రూరల్ పరిధిలో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.






# గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలి

**తహసిల్దార్ కు సిపిఐ మండల కార్యదర్శి భాస్కర్ వినతి**

**సంస్థాన్ నారాయణపురం,**

మే 15, (ప్రజాజ్యోతి) : సంస్థ నారాయణపురం మండల కేంద్రంలోని భారత్ గ్యాస్ కంపెనీకి చెందిన శ్రీలక్ష్మీ నరసింహ స్వామి గ్యాస్ ఏజెన్సీ గ్యాస్ సరఫరా చేయడంలో విఫలమైందని వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డిని కోరారు. శుక్రవారం ఈ మేరకు ఆయన సంస్థ అన్నారు మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. గత కొన్ని నెలలుగా గ్యాస్ ఏజెన్సీ వారు వినియోగదారులకు నెలల తరబడి గ్యాస్ ను సరఫరా చేయలేకపోతున్నారని విమర్శించారు. గ్యాస్ సరఫరా చేయకపోవడంతో వేలాదిమంది ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ప్రతినిత్యం గ్యాస్ కోసం ఇతర మండలాలు గ్రామాల నుంచి ప్రజలు ఏజెన్సీ కార్యాలయం వద్ద పడి కాపులు కాస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వారు తమ సొంత పనులను పక్కనపెట్టి కేవలం గ్యాస్ కోసమే నిత్యం తిరుగుతున్నారని వివరించారు. శుక్రవారం నాడు వందలాదిమంది వినియోగదారులు వచ్చి గ్యాస్ ఏజెన్సీ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులపై ఆగ్రహం




వ్యక్తం చేశారు. ఒక దశలో తొక్కిసలాట జరిగిందని, పోలీసుల ప్రమేయంతో సద్దు మణిగిందనీ వివరించారు. సరిగా గ్యాస్ సరఫరా చేయని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని దుబ్బాక భాస్కర్ కోరారు.

# బేగంపేట లో జింక మృతి...

**ఫెన్సింగ్ కు బలంగా ఢీకొనడంతో సంఘటన.....**

రాజాపేట, మే 15 (ప్రజా జ్యోతి ) రాజాపేట మండలం బేగంపేట గ్రామ సమీపంలో జిట్ట శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ బావి వద్ద మృతి చెందిన జింక శుక్రవారం గ్రామస్తులకు రైతులకు కనిపించింది. జింక చనిపోయి ఉండడంతో పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. . సమీప ఫెన్సింగ్ తీగకు బలంగా ఢీకొని తలకు తీవ్రంగా గాయమై మృతి చెందిందా లేక ఎవరైనా చంపేశారా అనే విషయమే గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. చల్లూరు నుండి బేగంపేట వెళ్లే రోడ్డులో ఈ వ్యవసాయ భూమి మెయిన్ రోడ్డు కి ఉండడం పలు అనుమానాలకు తావిస్తోంది. కాగా అంతకు ముందు రెండు జింకలు పరిగెడుతుండడం చూసినట్లు కొందరు రైతులు చెబుతున్నారు.



# బొందుగులలో ఉపాధి హామీ కార్మికుల నిరసన సమ్మె

రాజాపేట, మే 15 (ప్రజా జ్యోతి ) దేశవ్యాప్త సమ్మె సమ్మెలో భాగంగా రాజపేట మండలంలోని బొందుగుల గ్రామంలో శుక్రవారం పనిచేస్తూ ఉపాధి కార్మికులు నిరసన తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ హామీని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికుల గ్రామీణ ప్రాంతాల్లో సంపద సృష్టిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నారన్నారు. ఉపాధి హామీ ద్వారా చెరువులో పూడికతీత గట్ల నిర్మాణాలు మట్టి పనులు రహదారులు కాలువ నిర్మాణం, అభివృద్ధి లో కీలకపాత్ర పోషిస్తున్న కుటుంబాలను పోషించుకుంటున్న కార్మికుల పొట్ట గొట్టే ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసి బివి రాంజీ పథకం తెచ్చి కొత్త కొత్త జీవోలతో కార్మికులను పనికి దూరం చేస్తున్నారు పని ప్రదేశంలో మౌలిక సదుపాయాలు చేసి కార్మికులను ఇబ్బంది పెడుతున్నారు చేసిన పనికి కూలి అంతా వస్తుందో చెప్పకుండా వారంభారం డబ్బులు ఇవ్వకుండా కార్మికులను అవస్థలు పాలు చేస్తున్నారు ఇప్పటికైనా ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పాత చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో



రాజపేట మండల కార్యదర్శి కట్ట రవికుమార్, మండల గౌరవ అధ్యక్షులు గొల్లూరి ప్రభాకర్, కట్ట శ్రీకాంత్, ముక్కాపూసయ, కొమ్ము ఎల్లమ్మ, కొల్లూరు పుష్ప, ముక్క సోమరాజవ్వ, గురిజాకుంట ప్రమీల, బోయిని అరుణ, బల్లి సుగుణ, రేణుక, ముక్క ఉమా, ఉప్పరివాని యేసయ్య, కార్మికులు పాల్గొన్నారు. జీవోను రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం 90% నిధులు కేటాయించాలని పట్టణ పేదలకు ఉపాధి పని పెంచాలని ఈ సందర్భంగా పాల్ డిమాండ్ చేశారు

# గ్రంథాలయలను సద్వినియోగం చేసుకోండి.. గ్రంథాలయం చైర్మన్ అవేస్ చిస్తీ

**భువనగిరి,మే 15(ప్రజాజ్యోతి)**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర,వ్యాప్తంగా మే 11 నుండి,17 వరకు విద్య వారోత్సవాలు జరుగుతు న్నాయి.వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం, యాదాద్రి భువనగిరి,జిల్లా కేంద్ర గ్రంథా లయం లో విద్య వారోత్స వాల భాగంగా నేడు గ్రంథాల య దినోత్సవ,సందర్భంగా పుస్తక,ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా,జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎండి అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తీ పాల్గొని మాట్లాడుతూ పాఠకులకు వివిధ,రకాల కాంపిటేషన్ పుస్తకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.పాఠకులకు ఎలాంటి ఇబ్బందిగా ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. అదే



విధంగా,ప్రతి స్కూల్ నుంచి వారానికి ఒక్కరోజు స్కూల్ విద్యార్థు లను గ్రంథాలయానికి వచ్చే విధంగా,కృషి చేస్తానన్నారు పుస్తక ప్రియులు యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులు డీఈఓ. సత్యనారాయణ రావు మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డి ఎం ఈ ఓ నాగార్జున రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల 9,వ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ బొంతల నర్సింగ్ కాంగ్రెస్,పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కూర వెంకటేష్, బాలేశ్వర్ సార్ లైబ్రరీ,లీడర్స్,పాఠశాల పాల్గొన్నారు..

# నమ్మించి హత్య చేసిన నిందితులకు జీవిత ఖైదు

**హుజూర్ నగర్, మే 15 (ప్రజా జ్యోతి):**

వ్యక్తిని నమ్మించి దారుణంగా హత్య చేసిన నలుగురు హంతకులకు హుజూర్ నగర్ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ పి శివ రామ్ ప్రసాద్ జీవిత ఖైదు విధిస్తూ శుక్రవారం తీర్పు చెప్పారు. వివరాల్లోకి వెళితే మేళ్లచెరువు మండలం రామాపురం గ్రామానికి చెందిన చార్ల వెంకటేశ్వర్లు ఆటో డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన అతని సామాజిక వర్గానికి చెందిన ఒక అవివాహిత యువతితో ప్రేమాయణం కొనసాగిస్తున్నాడు. అంతకు మునుపు అదే గ్రామానికి చెందిన రెడపంగు కోటేశ్వరరావు అనే యువకుడు సదరు యువతితో ప్రేమలో పడి ఆమెను వివాహం చేసుకోవడానికి నిర్ణయించుకున్నాడు. తదుపరి అతను కంప్యూటర్ శిక్షణ కొరకు హైదరాబాద్ కు వెళ్ళగా సదరు యువతి చార్ల వెంకటేశ్వర్లు కు దగ్గరై అతనితో సన్నిహితంగా ఉండటం ప్రారంభించింది. ఇట్టి విషయాన్ని తన మిత్రులైన అదే గ్రామానికి చెందిన రెడపంగు శ్రీహరి, పెరిమి మహేష్, కొత్తపల్లి నాగ సైదులు ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న కోటేశ్వరరావు గ్రామానికి చేరుకుని తన మిత్రులతో సంప్రదించి ఎలాగైనా వెంకటేశ్వర్లు ను హత్య చేయడానికి తనతో సహకరించమని కోరగా అందుకు వారు అంగీకరించారు. హత్య చేయడానికి నలుగురు కలిసి పథకం రూపొందించి 2016 ఏప్రిల్ 15 వ తేదీ సాయంత్రం 6 గంటల సమయంలో చార్ల వెంకటేశ్వర్లు తన ఇంటి వద్ద ఉండగా రెడపంగు శ్రీహరి అతనికి ఫోన్ చేసి రామాపురం నుండి మేళ్లచెరువు వెళ్లి ఫ్రిజ్ తీసుకు రావడానికి ఆటో కిరాయికి కావాలని అడగగా అందుకు వెంకటేశ్వర్లు అంగీకరించి ఆటోను కిరాయికి తీసుకు వెళ్ళినాడు. చార్ల వెంకటేశ్వర్లు ఆటో లో రెడపంగు శ్రీహరి రామాపురం నుండి మేళ్లచెరువు కు వెళ్లారు. హంతకులు నలుగురు పన్నిన పన్నాగం లో భాగంగా కూల్ డ్రింక్ లో మత్తుమందు కలిపి వెంకటేశ్వర్లు కు తాపించి అతను మత్తులోకి జారుకున్న తర్వాత హత్య చేయాలనే నిర్ణయంతో ముందస్తుగానే శ్రీహరి మత్తు మాత్రలు కలిపిన కూల్ డ్రింక్ తన వద్ద ఉంచుకొని మేళ్లచెరువు కు బయలుదేరారు. అట్టి ఆటో ను రెడపంగు కోటేశ్వరరావు, పెరిమి మహేష్, కొత్తపల్లి నాగ సైదులు మోటార్ సైకిల్ పై వెంబడించినారు. మేళ్లచెరువు లో శ్రీహరి బీరు త్రాగగా

రెడపంగు వెంకటేశ్వర్లకు మత్తుమందు కలిపిన కూల్ డ్రింక్ ను తాపించినాడు. తిరిగి రామాపురం వస్తుండగా మార్గమధ్యంలో రేవూరు గ్రామ శివారులో నిర్మానుష్య ప్రదేశంలో తనకు వాంతి వస్తున్నదనే నెపంతో శ్రీహరి ఆటోని ఆపమని కోరగా వెంకటేశ్వర్లు రోడ్డు పక్కన ఆటోను నిలిపేసినాడు. ఇదే అదునుగా భావించిన రెడపంగు కోటేశ్వరరావు, పెరిమి మహేష్, కొత్తపల్లి నాగ సైదులు ఆటో వద్దకు వచ్చి మత్తులో ఉన్న వెంకటేశ్వర్ల ను బలవంతంగా ఎన్నెస్పీ కాల్వ వద్దకు తీసుకువెళ్లి రాళ్లతో అతని మర్మాంగాలపై మరియు శరీరంలో ఇతర భాగాలపై తీవ్రంగా కొట్టి, కోటేశ్వరరావు తనతో తెచ్చుకున్న తాడును మెడ చుట్టూ బిగించి అందరూ కలిసి హత్య చేశారు. తదనంతరం ఆటోలో శవాన్ని తీసుకొని వెళ్లి భీమా సిమెంట్ క్వారీ వద్ద ఆటోను వదిలేసి క్వారీలో శవాన్ని పడేసి వెళ్ళిపోయినారు.

# పాముకుంటలో . ముదిరాజ్ సంఘ భవనం శంకుస్థాపన.

రాజాపేట, మే 15 (ప్రజా జ్యోతి ) రాజపేట మండలం పాము కుంట గ్రామంలో ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి శుక్రవారం



రాజపేట మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు రంగ నరేష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ పెద్దలు ముదిరాజ్ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

# వివాదములో ఉన్న దారి, భూమిని విక్రయిస్తున్న సాల్వో ఇండస్ట్రీస్ లిమిటెడ్

రాజాపేట, మే 15 (ప్రజా జ్యోతి ) రాజాపేట మండలం చల్లూరు గ్రామములో సర్వెనెంబరు 322/4
లోని సాల్వో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు అక్రమంగా ప్లాట్ల విక్రయం జరుగుతూ అమాయకులను మోసం చేస్తున్నారని పలువురు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.

సాల్వో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ పేరు మీద 2023 సంవత్సరంలో డిటిసిపి హైదరాబాద్ వారి నుండి
టి.ఎల్. పి. నంబర్ . 161/2023/హెచ్ 70.59 సెంట్స్ లేఅవుట్ పర్మిషన్ తీసుకున్నారని వివరించారు. ఈ లేఅవుట్ కు సంబంధించిన దారి 0.24 గుంటలు 2020లో బాగస్థుల మధ్య వివాదం వలన ఆలేరు కొర్టులో సివిల్ వివాదములో ఉన్నదని తెలిపారు. నూ5/2020 ఈ లేఅవుట్ భూమి హద్దు దారుల శ్రీనాథ్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు 70.59 సెంట్స్ సర్వే డిమార్కషన్ సర్టిఫికెట్ చెల్లదు అని తెలంగాణ హైకోర్టు డబ్ల్యూ పి నంబర్ 9691/2024 ద్వారా ఆశ్రయించినట్లు వివరించారు. ఈ వివాదాము పై తెలంగాణా హైకొర్టువారు స్టే ఇచ్చినారని, ఐకాని ఇప్పుడు సాల్వో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ప్రజలకు లేఅవుట్లో ప్లాట్లు విక్రయించుచున్నారని తెలిపారు. ఆమాయక ప్రజలు మోసపోకుండా ప్రభుత్వ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నాంపల్లి,మే,15(ప్రజా జ్యోతి):మండలంలోని వడ్డేపల్లి లో జరిగిన శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభం కార్యక్రమంలో ప్రమాదవశాత్తు ధ్వజస్తంభం చివరి భాగం విరిగి పడడంతో తీవ్ర గాయాలై హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వడ్డేపల్లి నివాసి కడారి నర్సింహాను శుక్రవారం నాంపల్లి మండల జడ్పీటిసి ఏవి రెడ్డి, పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం రూ. 20వేలు ఆర్థిక సాయం అందజేశారు.



# ఘనంగా బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుని జన్మదిన వేడుకలు

మర్రిగూడ, మే 15(ప్రజాజ్యోతి): బిజెపి ఓబీసీ మోర్చా నల్గొండ జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు మర్రిగూడ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.కార్యకర్తల కోలాహలం మధ్య కేక్ కట్



చేసి శుభాకాంక్షలు తెలిపారు.బాణసంచా మోతలతో పండుగ వాతావరణాన్ని తలపించింది. ఫోన్ ద్వారా, సోషల్ మీడియా వేదికగా ఆయనకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పిట్టల శ్రీనివాస్ మాట్లాడుతూ పుట్టినరోజును పురస్కరించుకుని నిరుపేదలకు సాయం అందించిన కార్యకర్తలకు ధన్యవాదాలు. ప్రధాని మోదీ ఆశయాల సాధనలో, ప్రజల పక్షాన పోరాడటమే నా ప్రధాన లక్ష్యం. మీ ప్రేమాభిమానాలే నాకు కొండంత బలమని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు,వివిధ మోర్చాల అధ్యక్షులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్,డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి..

**నూతనకల్ ..మే 15 (ప్రజా జ్యోతి):**

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్,సిజిఎస్ గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని,పేద మధ్యతరగతి ప్రజలపై,రైతాంగం పై భారాలు మోపడం దుర్మార్గమని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ డీజిల్, పెట్రోల్ ధరలు పెంచడంతో వ్యవసాయ రంగం దెబ్బతిని పోతుందని అన్నారు.రైతాంగం పై ధరల ప్రభావం తీవ్రంగా ఉంటుందన్నారు.ఇప్పటికే రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతుంటే మరోవైపు పెట్రోల్ డీజిల్ ధరల భారం మోపడం సరికాదన్నారు.కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసమే మోడీ ప్రభుత్వం ప్రజలపై పెట్రోల్, డీజిల్ భారం మోపిందని విమర్శించారు.గత కొన్ని రోజులుగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయని ప్రజలు మొత్తుకుంటుంటే పెంచమని గొప్పలు చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత ప్రజలపై బారాలు మోపడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఎక్కడైనా ఎన్నికలు జరిగి ఫలితాలు వచ్చిన తర్వాత పెట్రోలు డీజిల్ ధరలు పెంచడం ఆనవాయితీగా వస్తుందన్నారు.తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరలను ఉపసంహరించుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.




# జంతు హింసకు పాల్పడితే కఠిన చర్యలు

## రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్



నల్గొండ మే 15(ప్రజాజ్యోతి ప్రతినిధి): శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన “జంతు హింస నివారణ సంఘం జిల్లా స్థాయి సమావేశంలో ” మాట్లాడుతూ జంతువులను హింసించరాదని, ప్రేమా, దయ, మానవత్వంతో చూసుకోవాలని చెప్పారు. జంతు హింసకు పాల్పడిన వారిపై జంతు సంరక్షణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం



జరుగుతుందని హెచ్చరించారు. జంతువుల రవాణా విషయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఒకే వాహనంలో అధిక సంఖ్యలో జంతువులను మరణించరాదని, ప్రతి వాహనంలో పరిమిత సంఖ్యలో మాత్రమే తరలించాలని, పశు వైద్యాధికారి సర్టిఫికేట్ లేకుండా జంతువులను తరలించడం నేరమని స్పష్టం చేశారు. రవాణా వాహనాల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తప్పనిసరిగా ఉండాలని, ట్రాన్స్‌పోర్ట్ అధికారులు అప్రమత్తంగా ఉండి జంతువుల అక్రమ రవాణాను అడ్డుకోవాలని సూచించారు. ఇతర మార్గాల ద్వారా జంతువులను అక్రమంగా తరలించే వారిని గుర్తించి పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపాలిటీల్లో జంతువులకు ఆశ్రయం కల్పించే విధంగా షెల్టర్లు ఏర్పాటు చేయాలని, రోడ్లపై తిరిగే పశువులను గోశాలలకు తరలించాలని సూచించారు. వీధి కుక్కల నియంత్రణ కోసం త్వరలో కుక్కల దత్తత కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. ఏబీసీ సెంటర్లు లేని ప్రాంతాల్లో త్వరితగతిన వాటిని ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.

పిల్లలు వీధి కుక్కల బారిన పడకుండా ప్రతి పాఠశాలలో అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అదనపు ఎస్పీ రమేష్, జిల్లా పశు సమర్థ అధికారి డాక్టర్ రమేష్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి..

**కాంటాలు పూర్తయిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి..**

**రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలి..**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్..**

**నూతనకల్.. మే 15 (ప్రజా జ్యోతి):**

ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఐకెపి, ఎఫ్ పి సి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు.వర్షాకాలం సమీపిస్తున్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటాలు వేయబడివున్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని,మిగతా ధాన్యాన్ని త్వరితగతిన కాంటాలు వేసి ధాన్యాన్ని ఎగుమతి చేయాలని, మిల్లుల యందు దిగుమతికి ఉన్న లారీలను వెంటనే అన్లోడ్ చేయుటకు ఒక ఇన్చార్జి పర్సన్ ను ఏర్పాటు చేసి నిరంతరం మిల్లర్లతో మాట్లాడుతూ దిగుమతిని వేగం చేసే విధంగా చూచుటకు ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.వర్షాకాలం సమీపిస్తున్నందున అకాల వర్షం పడినట్లయితే ధాన్యం తడిసి రైతులు నష్టపోతారని కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కాంటాలు వేగవంతం చేసి ధాన్యాన్ని ఎగుమతి చేయాలని,లారీల సప్లై కొరత ఉన్నట్లయితే వెంటనే తమకు తెలియజేసి అధికారులందరూ సమన్వయంతో పనిచేసి లారీలు ఏర్పాటు చేయుటకు తహసిల్దార్, ఎస్సై లను ఆదేశించారు.లారీలను వచ్చే విధంగా చూసి ధాన్యపు కొనుగోలును పూర్తి చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ఇంకా ఎవరైనా రైతులు ధాన్యాన్ని తూర్పార పట్టనట్లయితే తూర్పారబట్టి సిద్ధంగా ఉంచుకోవాలని కాంటాలు ఆలస్యం కాకుండా చూడాలని రైతులకు సూచించారు.మిల్లుల యందు ధాన్యపు దిగుమతి పై కోత విధించకుండా ప్రతి రైతు సోదరులు తాలుని శుభ్రం చేసేటట్లుగా కొనుగోలు కేంద్రం నిర్వాహకులు జాగ్రత్త వహించాలని లేనట్లయితే రైతులకు ఇబ్బంది కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. త్వరగా మండలంలో గల 24 ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని మొత్తంగా పూర్తి చేయుటకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు,ఎస్సై నాగరాజు,ఎంపీఓ



శశికళ, జిపిఓ లు,పంచాయితీ కార్యదర్శులు, ఏఈఓ లు,కొనుగోలు కేంద్రాల నిర్వహకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లను ముమ్మరం చేసేందుకు మండల ప్రత్యేక అధికారులు కొనుగోలు కేంద్రాలను సందర్శించాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





నల్గొండ మే 15(ప్రజాజ్యోతి ప్రతినిధి): ధాన్యం కొనుగోళ్లను మరింత ముమ్మరం చేసేందుకు మండల ప్రత్యేక అధికారులు కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. శుక్రవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ప్రభుత్వం ప్రాధామ్య పథకాలపై సమీక్షించారు. ప్రభుత్వ పథకాల లక్ష్యాల సాధనలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. ధాన్యం కొనుగోళ్లు ముమ్మరం చేసేందుకు గాను మండలాల ప్రత్యేక అధికారులు మండలాలకు వెళ్లి ధాన్యం కొనుగోళ్లు ఎక్కువగా పెండింగ్ ఉన్న కేంద్రాలను సందర్శించి కారణాలను విశ్లేషించాలని, లారీలు, హమాలీల కొరత ఉన్నట్లయితే వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లాకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు నూటికి నూరు శాతం గ్రౌండింగ్ చేయాలని, గ్రౌండింగ్ కాని వాటిని రద్దుచేసి కొత్త లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని చెప్పారు. ఎల్-3 నుండి ఎల్-1 కు వచ్చే కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. జూన్ 2న నిర్వహించనున్న లక్ష గృహప్రవేశాల కార్యక్రమానికి జిల్లాకు 6 వేల ఇళ్ల లక్ష్యం కేటాయించబడిందని, నిర్దేశించిన సమయానికి ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మీటర్లు, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు, టాయిలెట్లు తదితర మౌలిక వసతులను పూర్తిచేయాలని తెలిపారు. ఎన్ఆర్‌జీఎస్ నిధులతో చేపడుతున్న పనులపై మండలాల వారీగా లేబర్ రిపోర్టులు సేకరించాలని, జీపీ భవనాలు, వీవో భవనాలు, సీసీ రోడ్లు, స్కూల్ కాంపౌండ్ వాల్స్, అగ్రికల్చర్ గోదాములు, ఫుడ్ కోర్ట్ భవనాల నిర్మాణాలను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జీవో నెంబర్ 32 ప్రకారం ఉద్యోగుల బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రాధాన్యత క్రమంలో ఉద్యోగులకు అవకాశం కల్పించాలని, బదిలీలలో ఎలాంటి సమస్యలకు అవకాశం ఇవ్వకుండా బదిలీల ప్రక్రియ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు నెలలో కనీసం 15 రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు త్వరితగతిన అమలయ్యేలా పర్యవేక్షించాలని చెప్పారు. కాగా ప్రభుత్వ కార్యాలయాల పనులు మరింత వేగంగా, సమర్ధవంతంగా నిర్వహించేందుకు ఏఐ టూల్స్ ను ఎలా వినియోగించుకోవాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సమావేశానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు హాజరయ్యారు.

# మాజీ మున్సిపాలిటీ చైర్మన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రియల్టర్ అలీం



**భువనగిరి,మే 15**

(ప్రజాజ్యోతి)భువనగిరి,మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ జన్మదిన సందర్భంగా శాలువాతో, సత్కరించి,స్వీట్ అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యాదాద్రి భువనగిరి జిల్లా ప్రముఖ రియల్టర్ ఎండీ అబ్దుల్ అలీం ఈ సందర్భంగా వారు,మాట్లాడుతు నిరు పేదలకు ఎల్లప్పుడూ అండగా ఉండే బర్రె జహంగీర్ సుఖ సంతోషాలతో ఆయురా రోగ్యాలతో సదా వర్ధిల్లాలని ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు...ఈ జన్మదిన వేడుకల్లో బర్రె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అల్పపీడనంతో కోస్తాంధ్ర, రాయలసమీల్లో వర్షాలు

**విశాఖపట్నం**

నైరుతి బంగాళాఖాతం- పశ్చిమ మధ్య బంగాళాఖాతం సమీపంలో అల్పపీడనం కొనసాగుతోందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఇదే ప్రాంతంలో సముద్ర మట్టానికి 5.9 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని పేర్కొన్నారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణ న్యాయం

## ముగ్గురు సభ్యులతో కమిటీకి సిఎం ఆమోదం

**అమరావతి,**

అగ్రిగోల్డ్ బాధితులకు ఆరునెలల్లో న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. సీఎం అధ్యక్షతన గురువారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయడానికి సంబంధించి ముగ్గురు సభ్యులతో కమిటీ వేయాలని సీఎం ఆదేశించారు. ఎనిమిది రాష్ట్రాల్లో 19 లక్షల మంది బాధితులు ఉన్నారని తెలిపారు. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే 11 లక్షల మంది బాధితులు ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ కేసులో బాధితుల సొమ్ము తిన్న వారిలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలోని కొంతమంది కీలక అధికారులు ఉన్నారని వెల్లడించారు. అందువల్లే ఈ కేసుపై ముగ్గురు సభ్యులతో కమిటీ వేయాలని ఆదేశించారు. అగ్రిగోల్డ్‌లో పెట్టుబడులు పెట్టి మోసపోయిన వారందరికీ తప్పనిసరిగా న్యాయం చేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# చంద్రబాబు బాటలో ఏపి మంత్రులు

## కాన్వాయ్‌లో కార్లు తగ్గించుకున్న అమాత్యులు

**అమరావతి,**

అంతర్జాతీయ చమురు సంక్షోభం నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పిన పొదుపు సూత్రాలను ఏపీ మంత్రులు పాటిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ తరహాలోనే మంత్రులు కాన్వాయ్‌ను కుదించుకుంటున్నారు. ఈరోజు(గురువారం) ఉదయం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి నారా లోకేశ్ అల్పాహార విందును ఏర్పాటు చేశారు. ఈ విందుకు రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు ఎస్కార్ట్ వాహనం లేకుండా విందుకు వచ్చారు. అలాగే మంత్రులు అనిత, గుమ్మడి సంధ్యారాణి, సవిత, కొల్లు రవీంద్ర, పార్థసారథి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, పయ్యావుల కేశవ్ తదితరులు.. ఎస్కార్ట్ కాకుండా ఒక్కో వాహనంలోనే సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చారు. మంత్రి నారాయణ కూడా కాన్వాయ్‌ను కుదించుకున్నారు. గతంలో మంత్రి నారాయణ కారుతో పాటు కాన్వాయ్‌లో మరో నాలుగు వాహనాలు ఉండేవి. ప్రస్తుతం వాహన శ్రేణిలోని రెండు వాహనాలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. నేటి నుంచి మంత్రి నారాయణ కాన్వాయ్ 50 శాతం తగ్గగా.. కేవలం రెండు వాహనాలతోనే సీఎం క్యాంపు ఆఫీసుకు మంత్రి చేరుకున్నారు. సీఎం చంద్రబాబు వాహనశ్రేణిని తొమ్మిది వాహనాల నుంచి నాలుగుకు కుదించారు. సీఎం వాహనాలు 50 శాతం కుదించడంతో ఆయన భద్రత చూసే ఎన్ఎస్‌జీ కోసం ప్రత్యేక బస్సును ఏర్పాటు చేశారు. ఇకపై ఎన్ఎస్‌జీ సెక్యూరిటీ.. సీఎం కాన్వాయ్‌లో బస్సులోనే వెనుక వెళ్లనుంది. మంత్రి నారా లోకేశ్ కాన్వాయ్ సగానికి కుదిస్తూ నిర్ణయం తీసుకున్నారు. సీఆర్‌పీఎఫ్ భద్రత ఉండటంతో లోకేశ్ కాన్వాయ్‌లో మొత్తం నాలుగు వాహనాలు ఉండగా... వాహనాలు కుదించడంతో ఇక కాన్వాయ్‌లో రెండు వాహనాలు ఉండనున్నాయి. దీన్ని నేటి నుంచే అమలు చేయాలని నిర్ణయించారు.

# వరుస విజయాలతో ఆర్‌సిబి దూకుడు

## శతకంతో మరోమారు చెలరేగిన కోహ్లీ

## ఒత్తిడిలోనే బాగా అడుతానన్న విరాట్

**న్యూఢిల్లీ,**

ఐపీఎల్ 2026 సీజన్‌లోనూ డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు దూకుడుగా ఆడుతోంది. ఈ క్రమంలో వరుస విజయాలతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. తాజాగా కోల్‌కతాపై సూపర్ విక్టరీ సాధించింది. విరాట్ కోహ్లీ 105 పరుగుల అజేయ శతకంతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గానూ నిలిచాడు. ఐపీఎల్‌లో 9వ సెంచరీని నమోదు చేశాడు.